నా హృదయంలో ఏముంది? నేను ఏదైనా మాట చెపుతూ ఉంటే ఏ ప్రేరణ వలన చెపుతున్నాను, మీరు నిర్వాణ సుఖాన్ని పొందటానికి ఆ మాట ఉపయోగపడుతోందా అనేది చూసుకోండి. అంతేగాని నామరూపాల గొడవ, కులాల గొడవ మీకు వద్దు అని చెప్పాడు.

వారు అలా ఉన్నారు ఏమిటి? వీరు ఇలా ఉన్నారు ఏమిటి? అనుకోవద్దు. మన దేహప్రారబ్ధాన్ని బట్టి అలా సిద్ధమవుతారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు ఉండగా మనం ఇక్కడ పుట్టటం ఏమిటి? అంటే మనం ఎక్కడ పుట్టాలి, ఏ కుటుంబంలో పుట్టాలి ఇవి ఏమీ నీ ఇష్టంకాదు, అంతా ఈశ్వరసంకల్పం ప్రకారం జరుగుతుంది. నువ్వు చేసేది ఏమీ లేదు. వచ్చే జన్మలో నేను ఫలానా కుటుంబంలో పుట్టాలి అనుకుంటే పుట్టలేవు, నీ తెలివితేటలను బట్టి ఏమి జరగదు, అంతా ఈశ్వరనిర్ణయం ప్రకారం జరుగుతుంది. మనుషులు కూడా మీ ప్రారబ్ధాన్నిబట్టే సిద్ధమవుతారు. అందుచేత మంచిప్రారబ్ధం ఉంటే పొంగిపోకండి, చెడ్డ ప్రారబ్ధం ఉంటే కుంగిపోవద్దు, ప్రారబ్ధాన్ని ఓర్పుగా, సహనంగా అనుభవించండి. సహనం వల్ల మీ హృదయం యొక్క లోతులు పెరుగుతాయి, మనస్సు విశాలమవుతుంది. ఎక్కడో ఉన్న ఈశ్వరుడికి శరణాగతి చేయటం కాదు, నీ దేహంకంటే, మనస్సుకంటే అత్యంత దగ్గరగా నీ హృదయంలో ఉన్న ఈశ్వరుడికి శరణాగతి చెయ్యి.

భగవాన్ ఏమి చెప్పారు అంటే ఇప్పుడు నీకు ఒక దేహం ఉంది, దానితో తాదాత్మ్యం పొందుతున్నావు, చనిపోయాక మరల పుడతావు అప్పుడు వేరే దేహం వస్తుంది, మరల ఆ దేహంతో తాదాత్మ్యం పొందుతావు. మీ ఆలోచనలు, కోరికలు, పనులు అన్నీ దేహం చుట్టూ తిరుగుతూ ఉంటాయి. దీనివలన సాధించేది ఏమిటి? ఈ దేహాలు చనిపోయి, కొత్త దేహాలు రావటం వలన మీకు వచ్చేది ఏముంది? దీనివలన ఏమైనా ఆత్మజ్ఞానం వస్తుందా? అంటే రాదు. అసలు దేనిని నాశనం చేసుకోవాలో దాని మీద గురిపెట్టుగాని ఈ దేహాల గొడవ ఏమిటి? నీ లోపల ఉన్న సత్యం నీకు అనుభవంలోనికి వచ్చే వరకు అసత్యం నీకు సత్యంగానే కనిపిస్తుంది, నువ్వు మోహంలో పడతావు. మనం వారి స్నేహాలు పడితే పాడైపోతాము అనుకొన్నప్పుడు వారిని ఏమీ విమర్శించకూడదు, వారికి కొంత దూరంగా ఉంటే సరిపోతుంది. విమర్శించటం వలన మనస్సు పొల్యూట్ అయిపోతుంది. వారిమీద మనకు ద్వేషబుద్ధి ఉండకూడదు, ద్వేషబుద్ధి వలన మనం పాడైపోతాము. వారు మనతో ఏదైనా చెప్పినా, ఆ మాటలను మీరు విన్నా వాటిని లోపలకు తీసుకోకూడదు. ఆ మాటలను లోపలకు తీసుకోవటం వలన మనస్సు విషపూరితం అవుతుంది. కర్తను వెదికితే కర్తృత్వం పోతుంది. నారాయణం, పరబ్రహ్మం, సర్వ కారణ కారణం ఇది జ్ఞాపకం పెట్టుకున్నా కర్తృత్వం పోతుంది. అంటే అన్నింటికి ఆయనే కారణం అనుకొన్నప్పుడు ఇంక మీకు కర్తృత్వం ఏమిటి?




ఓం నమో భగవతే శ్రీ రమణాయ



# రమణ భాస్కర



వ్యవస్థాపక సంపాదకులు : **బి.వి.ఎల్.ఎన్.రాజు**

**సంపుటి : 17** **సంచిక : 01** **సెప్టెంబర్ 2011**

**రమణ భాస్కర**
**ఆధ్యాత్మిక మాస పత్రిక**
**పేజీలు : 16**

గౌరవ సంపాదకులు
శ్రీమతి **P.H.V.**
**సత్యవతి (హైమ)**

**చందా**
సంవత్సర చందా:రు॥150/-
విడి ప్రతి : రు॥ 15/-

**చిరునామా**
**రమణ భాస్కర**
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు - 534 265
ప॥గో॥ జిల్లా, ఆం॥ప్ర॥

పబ్లిషర్
**సద్గురు శ్రీ నాన్నగారు**
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు ~ 534 265
☎ 08814 - 224747
9247104551



**ఈ సంచికలో....**

ఐ-భీమవరం ... 30-12-2010

పాలకొల్లు ....... 04-07-2011



ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుడే శ్రీను) ఎస్.వి.ఆర్.కాంప్లెక్స్,
పాలకొల్లు, 9848716747


**(సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 30-12-2010, ఐ-భీమవరం)**

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఈ రోజు రమణజయంతి. 1879వ సంవత్సరం డిసెంబరు 30వ తేదీన భగవాన్ తిరుచ్చుళి గ్రామంలో శరీరం ధరించారు. మనవి ఖర్మ చేస్తే వచ్చిన శరీరాలు. వారిని కారణజన్ములు అంటారు. రమణుడికి సంబంధించినవి అన్నీ శివక్షేత్రాలు. తిరుచ్చుళి శివక్షేత్రం, మధురై శివక్షేత్రం, అరుణాచలం శివక్షేత్రం. శివుడు అంటే స్వచ్ఛమైనవాడు, తెల్లనివాడు. మన మనస్సు ఎక్కడైతే లయిస్తుందో అక్కడే మనకి శివుడు లభ్యమవుతాడు. భగవాన్ మధురైలో వాళ్ల పెదనాన్నగారి ఇంటి దగ్గర ఉండి చదువుకున్నారు. భగవాన్‌కి 12వ సంవత్సరములో వారి తండ్రిగారు మరణించారు. ఒకసారి భగవాన్ స్కూలుకి వెళుతూ ఉంటే వాళ్ల దూరపు బంధువు ఎదురు వస్తాడు. మావయ్యా ఎక్కడనుండి వస్తున్నావు అని అడిగాడు. అరుణాచలం నుండి వస్తున్నాను అన్నాడు. అరుణాచలం పేరు వినగానే భగవాన్‌కి ఏదో తెలియని దివ్యానుభూతి కలిగింది. అరుణాచలం అంటే భగవంతుడు కదా. నువ్వు భగవంతుడి దగ్గర నుంచి ఎలా వచ్చావు అని అడిగాడు. అరుణాచలం పేరు నువ్వు ఎప్పుడూ వినలేదా? అరుణాచలం అంటే ఒక ఊరు పేరు, అక్కడ అరుణాచలేశ్వరుడు గిరిరూపంలో ఉన్నాడు, లింగరూపంలో ఉన్నాడు, సిద్ధరూపంలో ఉన్నాడు అని చెప్పి బంధువు వెళ్ళిపోయాడు. అప్పటినుండి భగవాన్ మనస్సు కాలటం మొదలయ్యింది. పైకి మామూలుగా బడికి వెళ్ళివస్తున్నాడు కాని అరుణాచలం అనే పేరు వాడిని లోపల వెంటాడుతోంది. ఇది జరిగిన తరువాత 1896వ సంవత్సరం జూలై 16వ తేదీన పినతండ్రిగారి మేడ మీద గదిలో భగవాన్ కూర్చున్నారు. బ్రహ్మము అంటే ఏమిటో తెలియని వయస్సులో

బ్రహ్మానుభూతి పొందారు. సుమారు 20 నిమిషాలలో సాధనలతోటి పని లేకుండా భగవాన్‌కి మరణానుభవం కలిగింది. అది మన హ్యూమన్ మైండుకి అర్థం కాదు. అది దేవరహస్యం. ఈ శరీరం మరణించినది. ఈ శవమును స్మశానములో దహనము చేయుదురు. కాని శరీరమరణముతో నేను మరణించితినా? ఈ శరీరము నేనా? ఏ వస్తువుకి అయితే చావులేదో, పుట్టుకలేదో, ఎక్కడైతే ముగింపులేని శాంతి, సుఖము, ఆనందము ఉందో ఆ సద్వస్తువు తాను అని మరణానుభవం ద్వారా భగవాన్‌కి స్ఫురించింది. ఆ సంఘటన జరిగిన తరువాత భగవాన్‌కి భిన్నంగా ఏమీ కనపడలేదు. అంతా ఈశ్వరస్వరూపంగా కనిపించింది.

మరణానుభవం అయిన కొన్ని రోజులకు 1896 సెప్టెంబరు 1వ తేదీన భగవాన్ అరుణాచలం వచ్చేసారు. భగవాన్‌కి అరుణాచలంతో జన్మాంతర అనుబంధం. భగవాన్‌కి ఈశ్వరుడిపట్ల జనకభావం ఉండేది. భగవాన్ అరుణాచలేశ్వరుడిని ఏమీ కోరికలు కోరలేదు. కోరుకోవటానికి కోరుకునే వాడు అక్కడలేడు. ఓ తండ్రీ నీ ఆజ్ఞ అనుసరించి వచ్చాను అని తన్ను తాను అర్పించుకున్నారు. అప్పుడు అరుణాచలేశ్వరుడు భగవాన్‌ని టీచింగుకి ఉపయోగించుకున్నాడు. దక్షిణామూర్తి లాగ మౌనంగా ఉండేవారు. అవసరమైతే శంకరుడిలాగ బోధించే వారు. భగవాన్ కొంత కాలం గుడిలో ఉన్నారు. తరువాత మామిడితోపులో ఉండేవారు. 1899లో విరూపాక్షగుహకి వచ్చారు. గణపతిశాస్త్రిగారు, పండితులు అందరూ విరూపాక్షగుహకు రావటం మొదలుపెట్టారు. గణపతిశాస్త్రిగారు వచ్చేవరకూ భగవాన్ ఔన్నత్యం పెద్దగా ఎవరికీ తెలియదు. తపస్సు అంటే ఏమిటి? అని గణపతి శాస్త్రిగారు భగవాన్‌ని అడిగారు. ఈ నేను అన్న భావం ఎక్కడనుండి పుడుతోందో పరిశీలించినట్లయితే మనస్సు అందులో లీనమగును అదే తపస్సు అని చెప్పారు. 1916లో విరూపాక్షగుహనుండి స్కందాశ్రమం వచ్చారు. కందస్వామి అనే అతను ఆ ఆశ్రమం కట్టాడు. అందుచేత దానికి స్కందాశ్రమం అని పేరు వచ్చింది. స్కందాశ్రమంలో ఉండగా భగవాన్ తల్లి శరీరం వదిలిపెట్టారు. భగవాన్ ఏమన్నారు అంటే మా అమ్మ మరణించేటప్పటికి ఆవిడకు పునర్జన్మను తీసుకొనివచ్చే హేతువులు చాలా ఉన్నాయి, వాటిని ఒకోదానిని బయటకు లాగి కాల్చి బూడిద చేయవలసివచ్చింది. కానీ నా సహాయము ఏమీ లేకుండా గోలక్ష్మి మోక్షమును పొందినది అన్నారు. గోలక్ష్మి భగవాన్ పట్ల పరిపూర్ణమైన శరణాగతి పొందినది.

1922 డిసెంబరులో భగవాన్ రమణాశ్రమం వచ్చేసారు. రమణాశ్రమంలో 28 సంవత్సరాలు ఉన్నారు. అక్కడకు అనేకమంది అధికారులు వచ్చారు, పండితులు వచ్చారు, అందమైనవాళ్ళు వచ్చారు. ఎవరిమీద భగవాన్‌కు ఆకర్షణ కలుగలేదు. ఆకర్షింపబడేవాడు





ఈ నామరూపాల గొడవ ఎందుకు? బుద్ధుడు ఎక్కడ పుట్టాడు, ఎక్కడ చనిపోయాడు అనే గొడవలు అనవసరం, నా హృదయంలో ఏముందో చూడండి, నేను చెప్పిన మాటలు వినండి అని చెప్పాడు అంటే అక్కడ వ్యక్తిని మరిచిపోండి, ఇంపెర్సనల్‌గా ఉండండి అని చెప్పటం. తమేవ శరణం గచ్ఛ సర్వ భావేన భారత. నీ హృదయంలో ఈశ్వరుడు ఉన్నాడు. అన్ని రకములుగా, అన్ని విధములుగా ఆయనకు శరణాగతి చెందు. భగవంతుడు నీకు ఇచ్చిన అన్ని అవకాశములను ఆయన అనుగ్రహం సంపాదించటానికి ఉపయోగించుకో. అవకాశములు అందరికీ రావు, నీకు వచ్చిన అవకాశములను దుర్వినియోగం చేసుకోవద్దు, నీకు కష్టం వస్తే ఈశ్వరుని ప్రసాదం అనుకో, నీకు సంతోషం వస్తే అదీ ఆయన ప్రసాదం అనుకో. సమాజంలోకాని, మీ ఇంట్లోకాని ఏదైనా సంఘటన జరుగుతూ ఉంటే అది ఈశ్వరునికి తెలియకుండా జరుగదు. అందుచేత నీకు ఏదైనా కష్టం వస్తే, ఓర్పుగా అనుభవించు, అది పోతుంది, వచ్చే జన్మలో తిరిగిరాదు.

బుద్ధుడిలో మనం ఆక్షేపించే విషయాలు ఏమీ లేవు. గీతలో పనికి ఎక్కువ విలువ ఇచ్చాడు కాని బుద్ధుడు పనికి అంత విలువ ఇవ్వలేదు. ఆయనకు మనిషి మీద విపరీతమైన ప్రేమ. అసలు ఏ విషయంలోను నీకు బెంగ ఉండకూడదు, దుఃఖం ఉండకూడదు. అందుచేత ఈ బాధలు, విషాదం, దుఃఖం అనేవి లేకుండా వీటిని అతిక్రమించి నిర్వాణసుఖం లోనికి, ఆత్మసుఖంలోనికి నిన్ను మేల్కొలపటానికి ఆయన ప్రయత్నం చేసాడు కాని మిగతా కోణాలు ఆయన అంత పట్టించుకోలేదు. దేవతల గొడవ కూడా ఆయన పట్టించుకోలేదు. మనిషి జీవించి ఉండగానే దుఃఖస్పర్శలేని స్థితికి, అమృతానుభవంలోనికి తీసుకొనిపోవటానికి చూసాడు. మనం ఏ ఊరిలో అయితే పుట్టామో ఆ ఊరిలో భిక్ష చేసుకోవటానికి అందరూ తెలిసినవారు ఉంటారు అని కొంచెం మొహమాటపడతాము కాని బుద్ధుడు ఆయన రాజ్యంలోని నగరంలో భిక్ష చేసుకొన్నాడు. బుద్ధుడి చరిత్రలోని కొన్ని విషయాలు మనం ఊహించలేము. బుద్ధుడి కొడుకు పేరు రాహులుడు. బుద్ధుడి భార్య కొడుకుతో అంటుంది మీ తండ్రిని ఇంతవరకు నువ్వు చూడలేదు, ఈ బుద్ధుడే నీకు తండ్రి అని చెబుతుంది. ఈ రాజ్యాన్ని నువ్వు పరిపాలించుకో, నువ్వే వారసుడవు కదా అని బుద్ధుడు కొడుకుతో చెప్పలేదు. భిక్షపాత్ర కొడుకుకి ఇచ్చి నువ్వు నిర్వాణసుఖాన్ని పొందాలి రాహుల్ అని చెప్పాడు. వరల్డ్ హిస్టరీలో ఎక్కడైనా మీరు ఇటువంటి సంఘటన చదివారా? వివేకానంద ఏమన్నాడు అంటే రామకృష్ణుడు నా గురువేకాని బుద్ధుడితో పోల్చదగినవాడు ఎవడు ఉన్నాడు అంటాడు. బుద్ధుడు నామరూపాలకు విలువ ఇవ్వలేదు. నా పేరు ఎందుకు? నా బొమ్మలు ఎందుకు? నేను ఎక్కడ పుడితే ఏముంది? నేను ఎక్కడ చనిపోతే ఏముంది? ఈ గొడవలు అనవసరం.

ఆయన బింబిసారుడి భార్య వంక చూసాడు, ఆయన ఏమీ పలుకరించలేదు. అటువంటి చూపు ఆవిడ జీవితంలో ఎక్కడా చూడలేదు. ఆయన చూపులో మాయలేదు, కామంలేదు, నూరుశాతం దయే. అంత వండర్‌ఫుల్ లుక్. తరువాత ఆ చూపు ఆవిడలో మార్పు తీసుకొని రావటం ప్రారంభించింది. ఆ చూపుకంటే నా అందం గొప్పగా ఉందా అనే ప్రశ్న ఆవిడలో కలిగింది. ఆ రూపానికి సంబంధించిన గర్వం పోయింది. ఇప్పుడు మీలో కొంతమంది అందంగా ఉండవచ్చు, కొంచెం ముసలితనం వచ్చాక అసలు మీ వంకచూడలేము. అంటే మీ అందం నిజంకాదు, మీ డబ్బు నిజంకాదు, మీ కీర్తి నిజంకాదు, నిజంకానిదేదీ సత్యం కాదు, అదీ బుద్ధుడి సిద్ధాంతం. మహాత్ములనుకాని, మహర్షులనుకాని, సత్పురుషులనుకాని దర్శించటం వలన ఆ దర్శనం ఊరికేపోదు, ఆ దర్శనం వలన మనకు ఎంతో లాభం వస్తుంది, అది వెంటనే మనకు తెలియకపోవచ్చు.

మీరు దేవుడిని చూసారా అని ఒకరు రమణమహర్షిగారిని అడిగారు. దేవుడిని చూడటానికి ఇక్కడ ఎవడైనా మిగిలిఉంటే వాడు దేవుడిని చూస్తాడు, ఇక్కడ ఎవడూ మిగలలేదు కదా అన్నారు. ఎంత బ్యూటీఫుల్‌గా ఉందో చూడండి. జ్ఞానులు విచారణ మార్గంలో ఉన్నా, భక్తులు శరణాగతి మార్గంలో ఉన్నా గమ్యం ఒక్కటే. మార్గాలు తేడా కాని మనలను మోక్ష సుఖంలోనికి తీసుకొనిపోతారు. కృష్ణుడు మహిమలు చేసాడు, క్రీస్తు కొన్ని మహిమలు చేసాడు కాని బుద్ధుడు ఒక్క మహిమ కూడా చేయలేదు, మహిమలు చేసే శక్తి ఆయనకు ఉన్నా చేయలేదు. అంటే ఏవో మహిమలు చూపించి మిమ్మల్ని లౌకికులుగా చేయకూడదు, ప్రపంచం వైపుకు తిప్పకూడదు. మిమ్మల్ని అభౌతికస్థితికి, అలౌకికస్థితికి తీసుకొని పోవటమే ఆయన ఉద్దేశం. మనం మనుషులుగా బతకలేకపోతున్నాము కాని మనకు ఆత్మజ్ఞానం వచ్చేయాలి అనుకుంటున్నాము. ఊహలు ఊళ్ళు ఏలుతున్నాయి, రాత గాడిదల్ని కాస్తోంది అని సామెత ఉంది కదా. మనం మనిషిగా బతకలేకపోతున్నాము, మనిషికి ఉండవలసిన లక్షణాలు లేవు ఇంక మహావిష్ణువుతో సమానం, దేవతలతో సమానం అనుకుంటే ఎలాగ?

బుద్ధుడు ప్రతీ విషయం చాలా ప్రశాంతంగా చెపుతాడు, మొఖంలో ఎక్కడా ఉద్రేకం కనబడదు. మీరు ఏవైనా అనవసరమైన మాటలు మాట్లాడితే మరల మిమ్మల్ని అనవసరమైన మాటలు అనడు. మీరు నాకు ఏదైనా పండు ఇస్తారు అనుకోండి. ఆ పండును నేను తీసుకోకపోతే ఆ పండు ఎవరికి వస్తుంది అని అడుగుతాడు. అంటే ఆ పండు మరల మాకే వచ్చేస్తుంది. అలాగే మీరు మాట్లాడిన మాటలను తీసుకుంటే అవి నాకు వస్తాయి, మీ మాటలు నేనేమీ తీసుకోవటం లేదు అంటే అవి మీకే వచ్చేస్తాయి అని చెప్పాడు. నన్ను ఆరాధించండి అని కృష్ణుడు చెపుతాడు కాని బుద్ధుడు అది కూడా చెప్పడు.





అక్కడలేడు. భగవాన్ చేతికి కేన్సర్ వచ్చింది. ఆయన ఎప్పుడూ కేన్సర్‌కి అనుకూలంగా లేరు, ప్రతికూలంగా లేరు. భగవాన్ అనేవారు డాక్టర్లు వస్తున్నారు, వైద్యం చేస్తున్నారు కాని డాక్టర్లు వైద్యం చేసినా, చెయ్యకపోయినా వారు వచ్చిన పని వారు చూచుకుంటారు అని కేన్సర్‌ని అనేవారు. దేవుడు ఒక తలంపు, జగత్తు ఒక తలంపు, దేహము ఒక తలంపు జీవితంలో అన్ని తలంపులే అని చెప్పిన రమణమహర్షిగారికి అరుణాచలం మీద ప్రేమ పోలేదు. భగవాన్ ఇంక రెండు నిమిషాలలో శరీరం వదిలిపెడతారనగా అక్కడ భక్తులు అందరూ అరుణాచలశివ, అరుణాచల శివ అని చాంటింగ్ మొదలుపెట్టారు. అంతవరకు కళ్ళు మూసుకున్న భగవాన్ ఒక్కసారి కళ్ళు తెరిచారు. కళ్ళు తెరిచిన వెంటనే ఆయన కళ్ళమ్మటా బొటబొటా కన్నీళ్ళు కారినాయి. ఆ కన్నీరు దుఃఖం వలన వచ్చినది కాదు. ఆనందం వలన వచ్చిన కన్నీరు. భగవాన్‌కి అరుణాచలేశ్వరుడి పట్ల ప్రేమ అది. 1950వ సంవత్సరం ఏప్రియల్ 14వ తేదీ రాత్రి 8 గంటల 47 నిమిషాలకు భగవాన్ శరీరం నుండి ప్రాణం బహిర్గతం అవ్వటం, ఆకాశంలో పెద్ద వెలుతురు వచ్చి ఆ వెలుతురు ప్రయాణం చేసి అరుణగిరిలో ఐక్యం అయ్యింది.

ఫలకాంక్ష విడిచిపెట్టమని పరమాత్మ చెప్తున్నాడు. నువ్వు పని చెయ్యటం తప్పకాదు. పనిచెయ్యాలి. నీ దేహప్రారబ్దాన్ని బట్టి నీకు ఫలితం ఎంత ఇవ్వాలో అంతా ఈశ్వరుడు ఇస్తాడు. కానీ నువ్వు ఫలితం ఆశించావా, అది పునర్జన్మలకు కారణం అవుతుంది. అంటే లోపల బీజాలు పడిపోతాయి. పూర్వ మీమాంస వాళ్ళు అంటారు మనం మంచికర్మ చేస్తే మంచి ఫలితం వస్తుంది. మనం చెడ్డ కర్మ చేస్తే చెడ్డ ఫలితం వస్తుంది. మనం చేసిన కర్మే మనకు ఫలితం ఇస్తుంది కాని, మీకు ఫలితాన్ని ఇవ్వటానికి దేవుడు ఎందుకు అంటారు. భగవాన్ అన్నారు కర్తురాజ్ఞయా అంటే నువ్వు కర్మ చేస్తున్నావు ఫలితాన్ని ఇచ్చేవాడు ఈశ్వరుడు. ఆయనే కర్మ ఫలదాత. కర్మ జడము. కర్మ ఫలితాన్ని ఇవ్వలేదు అన్నారు. ఒకేమాట అందరూ మాట్లాడవచ్చు, ఒకేపని అందరూ చేయవచ్చు కాని భగవంతుడు ఒకళ్ళకి ఎక్కువ మార్కులు వేస్తున్నాడు, ఒకళ్ళకి తక్కువ మార్కులు వేస్తున్నాడు. ఇద్దరూ ఒకేపని చేసారు కదా మరి ఇద్దరికీ మార్కులు తేడా వెయ్యటం అన్యాయం కదా అంటే మరి నువ్వు ఆ పని చేసేటప్పుడు గౌరవం వస్తుందని చేస్తున్నావా? ఆ పని పని కోసమే చేస్తున్నావా అని లోపల చూచి మార్కులు వేస్తాడు. నువ్వు మాట్లాడేటప్పుడు ఆ మాట వెనకాల ప్రేమ ఉందా! లేక యాంత్రికంగా మాట్లాడుతున్నావా అని లోపల చూచి మార్కులు వేస్తాడు. నీకు ఒక ఆలోచన వచ్చింది అనుకో ఆ ఆలోచన నీ స్వార్థం కోసం వచ్చిందా లేక ఎవరినైనా ఉద్ధరించటానికి వచ్చిందా అని నీలోపల ఆలోచన భగవంతుడు చూస్తాడు. అన్ని కోణాలు చూచుకొని ఈశ్వరుడు మార్కులు వేస్తాడు. కోరిక లేకుండా పని చేసినవాడికి నూటికి యాభై మార్కులు

వేస్తే, కోరికతో పని చేసిన వాడికి నూటికి పది మార్కులు వేస్తాడు పని సమానమే అదే కర్తృరాజ్ఞయా. కర్మ ఫలాన్ని ఇచ్చేవాడు ఈశ్వరుడు. మనకి ఎక్కడా మమకారం లేదు అనుకోండి మీ మనస్సు ఇంక ఎక్కడికి వెడుతుంది, వెళ్లమన్నా ఆ మనస్సు ఎక్కడికి వెళ్లదు. కృష్ణుడు గీతలో ఏమని చెప్పాడు అంటే మీ మనస్సు ఏ విషయం మీదకు వెళుతోందో చూచుకుని సాధన చేసి దానిని విత్‌డ్రా చేసుకుని భగవంతుడి పాదాల దగ్గర పెట్టి ఉంచండి. ఆ మనస్సు ఎన్నిసార్లు బయటకు వెడితే అన్నిసార్లూ మీరు చిరాకు పడకుండా, విసుగు లేకుండా వెనక్కి తీసుకురావాలి. విషయచింతన చేస్తున్న మనస్సుని వెనక్కిలాగి దైవచింతన, ఆత్మ చింతన చేస్తే అప్పుడు మనస్సులేని స్థితిని మీరు పొందుతారు అని కృష్ణుడు రోగానికి మందు చెప్పాడు.

నేను యజ్ఞాలు చేస్తున్నాను, వేదం కూడా పారాయణ చేస్తున్నాను అని ఒక పండితుడు భగవాన్‌తో చెబితే తరువాత ఇంకేమి చేస్తున్నావు అని అడిగారు. గ్రామాలలో కొన్ని పుణ్య కార్యక్రమాలు చేస్తున్నాను అని చెప్పాడు. ఎవడైతే ఇవన్నీ చేస్తున్నాడో మరి వాడిని వదిలావా అన్నారు. నేను మీరు చెప్పే నేనుని కూడా వదిలేసాను అన్నాడు. ఒక నేను ఇంకొక నేనుని వదిలేసింది అంటే ఇంకో నేను ఉంది కదా, మరి ఆ నేను ఎవరు అన్నారు భగవాన్. ఆ పండితుడికి ఏమీ అర్థం కాలేదు. వాడు గొప్ప సంస్కృత పండితుడు. వాడికి ఏమీ రాదని అర్థం అయిపోయింది. ఆ నేనుని అక్కడ పెట్టుకున్నావు కదా, ఇంక నువ్వు ఏమి వదిలేస్తావు. నీకు దేహగతమైన నేను లేకపోతే నీకు ఏమీ లేనట్టే. దేహగతమైన నేను ఉంటే అంతా ఉన్నట్టే ఇదీ సిద్ధాంతం అన్నారు. ఆ నేను జలగలాంటిది. జలగ ఒక జంతువును పట్టుకుని దాని రక్తం పీల్చేసి, ఇంకో జంతువు రక్తం తాగటానికి ఎలాగ వెళ్లిపోతుందో అలాగే ఈ నేను కూడా ఏదో రూపాన్ని పట్టుకుని తిరుగుతూ ఉంటుంది. మీకు ఒక రూపం మీద ఇష్టం పోయింది అనుకోండి అది అలా పడి ఉండదు, ఇంకో రూపాన్ని పట్టుకుంటుంది. ఆ రూపం మీద ఇష్టంపోతే ఇంకో రూపాన్ని పట్టుకుంటుంది. ఎందుచేతనంటే రూపం లేకపోతే అది ఉండలేదు. అందుచేత చనిపోయే వరకూ ఏదో రూపాన్ని పట్టుకుంటుంది. కొంతమంది చనిపోయేటప్పుడు వారిని చూడాలని ఉంది, వీరిని చూడాలని ఉంది అంటారు. ఈ శవం ఇంకో శవాన్ని తీసుకురమ్మంటూ ఉంటుంది. అంటే ఈ చనిపోయే జీవుడు ఆఖరిశ్వాసలో ఏదో రూపాన్ని పట్టుకుని చనిపోతాడు. ఈ దేహగతమైన నేనుని బలపర్చేది ఏమిటి అంటే రూపచింతన, నామచింతన.

మీకు ఎప్పుడూ సుఖాలేకాదు, కష్టాలుకూడా రావటం మంచిదే అని భగవాన్ అంటారు. మీరు అనుకున్న పని అయిపోతే మనస్సు అంతర్ముఖం అవ్వదు. బాహ్యముఖానికి





దగ్గర ఉన్నాయి అనుకోండి, ఆ కారణాలు ఉన్నప్పటికీ మీకు ద్వేషబుద్ధి కలగకుండా ఉంటే అప్పుడు భగవదనుగ్రహానికి మీరు పాత్రులవుతారు. మన ఇంట్లో మనం డ్యూటీ చెయ్యాలికాని ఎవరి గురించి బెంగపెట్టుకోకూడదు. మన శరీరానికి ప్రారబ్ధం ఎలాగ ఉందో అలాగే ఇంట్లో వాళ్ల శరీరాలకి కూడా ప్రారబ్ధం ఉంటుంది. మనం ఏదైనా వాళ్లకి మంచి చెప్పవచ్చు, వాళ్ల ప్రారబ్ధాన్ని బట్టి వాళ్లు చేస్తారు కాని మనం చెప్పినట్లు చెయ్యరు. అందుచేత ఇంట్లో వాళ్లపట్ల డ్యూటీ చెయ్యాలి కాని ఎటాచ్‌మెంటు పెట్టుకోకూడదు, నువ్వు సాధన చేసి, ఏకాంత వాసం చేసి, సత్‌పురుషుల సహవాసం చేసి, సద్‌గ్రంథాలు అధ్యయనం చేసి, జపతపాలు, ధ్యానాలు చేసి ముందు ఈ రాగద్వేషాల్లోంచి బయటికి రావటానికి ప్రయత్నం చెయ్యి. నువ్వు చేసే ప్రయత్నమే నా దయకింద మారిపోతుంది అర్జునా అన్నాడు పరమాత్మ.

కర్తను వెదికితే కర్తృత్వం పోతుంది అది విచారణామార్గం. నారాయణం పరబ్రహ్మం సర్వ కారణ కారణం ఇది జ్ఞాపకం పెట్టుకొన్నా మీకు కర్తృత్వం పోతుంది. మీరు పిండి రుబ్బినప్పుడు ఎలా రుబ్బుతారో అలా ఈ మాటను మీ మనస్సులో తిప్పుకోవాలి. అలా తిప్పుకొంటూ ఉంటే కొంతకాలానికి మీ కర్తృత్వం పల్చబడిపోతుంది. అన్నింటికి నారాయణుడే కారణం అని మీకు అర్థమైనప్పుడు ఇంక మీకు కర్తృత్వం ఏమిటి? అన్నింటికి నేనే కర్తను అనుకోవటం వలన నీకు దుఃఖం వస్తోంది. నేను కర్తను కాదు నారాయణుడే కర్త అని తెలిసినప్పుడు ఇంక నీకు దుఃఖం ఎక్కడనుండి వస్తుంది. ఈ వాక్యాన్ని ఊరికే వింటే సరిపోదు దానిని మీ మనస్సులో తిప్పుకోవాలి, అది మీకు అవగాహనలోనికి రావాలి అంటే మీ బుద్ధిలో ఒక భాగం అవ్వాలి.

గౌతమబుద్ధుడి టైములో బింబిసారుడు అనే ఒక చక్రవర్తి ఉండేవాడు. ఆయనకు బుద్ధుడు అంటే చాలా ఇష్టం. బుద్ధుడు ఆ ప్రాంతంలో ఉన్నప్పుడు ఒక వనం ఇచ్చి అక్కడ ఉండమని చెప్పేవాడు. ఆయన రోజూ వెళ్లి బుద్ధుడిని దర్శనం చేసుకొనేవాడు. కాని బింబిసారుడి భార్యకు బుద్ధుడు అంటే ఇష్టం లేదు. బింబిసారుడి భార్య చాలా అందంగా ఉంటుంది. దేశంలో మీ అంత అందం ఎవరికీ లేదు అని ఆవిడను పొగడాలి. బుద్ధుడు నామరూపాలకు విలువ ఇవ్వలేదు. అసలు రూపానికే విలువ ఇవ్వనప్పుడు ఇంక ఆవిడ అందాన్ని ఏమి పొగుడుతాడు. అందుచేత బింబిసారుడు ఎన్నిసార్లు చెప్పినా ఆవిడ బుద్ధుడి దగ్గరకు రాను అని చెప్పేది. కొంతమంది ఆవిడకు ఏమి చెప్పారు అంటే మీరు బుద్ధుడి దగ్గరకు రాకపోయినా బుద్దుడు ఉండే వనం తప్పక చూసి రండి, ఆ వనం చాలా బాగుంటుంది అని చెప్పారు. బుద్ధుడు ఆ వనంలో ఎప్పుడు ఉండడో చెప్పండి చూసి వస్తాను అంది. బుద్ధుడు ఉదయం 11 గంటల టైములో బిక్షకు వెళతాడు అప్పుడు వెళ్లండి అని చెప్పారు. ఆవిడ వెళ్లి ఆ వనం చూసి తిరిగి వస్తూ ఉంటే బుద్ధుడు ఎదురు వచ్చాడు.

కొంత తినేటప్పటికి సరిపోతుంది అని మీ శరీరం చెబుతుంది. రుచిగా ఉందని ఎక్కువ తినకూడదు. దేహం నిలబడటానికి సరిపడే తినండి. వాక్కాయ మానసః అంటే మనకి పుణ్యం సంపాదించి పెట్టినా, పాపం సంపాదించి పెట్టినా శరీరం, మనస్సు, మాట ఈ మూడే తెస్తాయి. అందుచేత ఈ మూడింటిని జాగ్రత్తగా ఉపయోగించుకో. శరీరాన్ని, మాటని, మనస్సుని స్వాధీనములో పెట్టుకో, రూపాయల్ని పొయ్యిలో పెట్టి కాఫీ కాచి ఇవ్వటం ఎలా ఉంటుందో, నీ శరీరాన్ని, మనస్సునీ, వాక్కునీ అవసరంలేని విషయాలకి ఉపయోగించటం అలాగే ఉంటుంది. ఏ మాట మాట్లాడాలి, ఏమాట మాట్లాడకూడదు అనే వివేకం ఉండాలి, యుక్తంగా మాట్లాడండి. మీ శరీరాన్ని కూడా ఊరికే దుర్వినియోగం చేయకండి, శరీరంతో అవసరమైన పనులే చేసుకోండి. ధ్యానయోగపరో అంటే ధ్యానయోగం అలవాటు చేసుకో. మీకు ధ్యానం అలవాటు లేకపోతే జపం ఎక్కువగా చేస్తే అది ధ్యానస్థితికి దారితీస్తుంది. ధ్యానం వలన మనస్సుకి ఆగ్రహం తగ్గుతుంది, నిగ్రహం వస్తుంది. నిత్యం వైరాగ్యం సముపాశ్రితః అంటే మీకు ఆత్మజ్ఞానం కావాలంటే వైరాగ్యాన్ని ఆశ్రయించండి. మీరు వైరాగ్యాన్ని ఆశ్రయిస్తే అది జ్ఞానానికి తీసుకువెళుతుంది.

**బుద్ధ్యావిశుద్ధయా యుక్తో ధృత్యాత్మానం నియమ్య చ,**
**శబ్దాదీన్విషయాం స్త్యక్త్వా రాగద్వేషౌ వ్యుదస్యచ (18-51)**

విశుద్ధ బుద్ధి సంపాదించు అంటే శుద్ధబుద్ధిని సంపాదించుకోమని చెప్పటం. అంటే నీ బుద్ధి నిర్మలంగా ఉండాలి, ఏకాగ్రంగా ఉండాలి. మనం పరమేశ్వరుడిని ప్రార్థించగా, ప్రార్థించగా మంచీ, చెడ్డా విభజించుకునే బుద్ధిని, మంచి బుద్ధిని భగవంతుడు మనకి ప్రసాదిస్తాడు. మనిషికి ఎంతోకొంత ధైర్యం ఉండాలి. ధైర్యం లేకపోతే నీ మనస్సుని నువ్వు స్వాధీనం చేసుకోలేవు. పిరికివాడు ఏదీ సాధించలేడు. ధైర్యంతోటే నీ మనస్సునీ, ఇంద్రియాలనీ నువ్వు స్వాధీనం చేసుకోవాలి. శబ్దం అంటే కొంతమందికి దేశంలో అన్ని గొడవలు వాళ్ళకే కావాలి. వాళ్ళు ఎలా ఉన్నారో వాళ్ళకి అక్కరలేదు. వాళ్ళు బాగుపడుతున్నారో లేదో వాళ్ళకి తెలియదు. ఇక్కడ మాటలు అక్కడ చెప్పటం, అక్కడ మాటలు ఇక్కడ చెప్పటం వాళ్ళని కలహప్రియులు అంటారు. వాళ్ళకి అదే ఆహారం. ముందు ఆ శబ్దాన్ని నిగ్రహించుకోండి. శబ్దము, స్పర్శ, రూపము ఇటువంటి గొడవలు బుద్ధుడికి అసలు లేవు. వాళ్ళు ఏమనుకుంటున్నారు, వీళ్ళు ఏమనుకుంటున్నారు అని ఇటువంటి మాటలకి నీ చెవులు అప్పగించకు. నువ్వు పాడైపోతావు. నీ మైండు స్లోగా విషపూరితం అయిపోతుంది. అందుచేత శబ్దాలకి సంబంధించిన విషయాల నుండి నువ్వు సాధన చేసి విడుదల పొందు. నీ మనస్సులో రాగద్వేషాలు పుట్టనివ్వకు. ఒక మనిషిని ద్వేషించటానికి తగిన కారణాలు మీ





వచ్చేస్తూ ఉంటుంది. మీకు కష్టం వచ్చింది అనుకోండి, ఇన్ని జాగ్రత్తలు తీసుకొన్న ఎందుకు ఈ కష్టం వచ్చింది అని అప్పుడు మీ మనస్సు అంతర్ముఖం అవుతుంది. ఏదో ఒక శక్తి ఉంది అని నీకు స్ఫురిస్తుంది. నువ్వు చేసుకున్న ఖర్మనే నీకు ఈశ్వరుడు ఆపరేట్ చేస్తాడు. అది నీ ఖర్మ అని తెలియక ఈశ్వరుడు ఇలా ఎందుకు చేసాడు, అలా ఎందుకు చేసాడు అని నువ్వు అనుకుంటున్నావు. ఖర్మ వేరు, కర్మ వేరు. కర్మ అంటే పని. నువ్వు మానసికంగాకాని, శారీరకంగాకాని పెయిన్ అనుభవిస్తున్నావు అనుకో అది ఖర్మ. భగవాన్‌కి ఎందుచేత ఖర్మ లేదు అంటే, ఖర్మ ఎవరు అనుభవిస్తారు? మనస్సు అనుభవిస్తుంది, దేహం అనుభవిస్తుంది. ఆ రెండింటిని దాటివెళ్ళి పోయారు భగవాన్. ఇంక ఆయనకు ఖర్మ ఏమిటి? మనల్ని దేహం అనే కట్రాడుకు కట్టేసి, దేహభావన మనకి పెట్టి దెబ్బలు కొడుతున్నాడు. ఆ తాడు తెంపేసుకుంటే ఏమీ లేదు. దూడ తాడు తెంపేసుకుని వెళ్ళిపోతే ఓనరు ఏమి చేస్తాడు. మనకి ఆ తాడు తెంపేసుకునేంత వైరాగ్యం లేదు.

ఏది నిజము అని భగవాన్‌ని అడిగితే ఏ ఆలంబనం లేకుండా స్వతంత్రముగా తనంతట తానే నిలబడి ఏ వస్తువు అయితే ఉంటుందో అది ఒక్కటే నిజం అన్నారు. అది నీవై ఉన్నావు, కానీ దాని తాలుక అనుభవం నీకు లేదు. ఆ అనుభవం లేకపోవటం వలన నీకు సుఖం లేదు, శాంతి లేదు, ఆనందం లేదు. మీకు దేహభావన ఉన్నప్పుడు కూడా మీరు బ్రహ్మము అయి ఉన్నారు, మీరు ఏదైతే అయి ఉన్నారో దానికి చావులేదు. దాని తాలుక అనుభవం నీకు లేకపోవటం వలన ఈ శరీరం చనిపోయినప్పుడు నేను చనిపోతున్నాను అనుకుంటారు. ఈ దేహం చనిపోయే టైముకి మీకు బ్రహ్మభావన వచ్చింది అనుకోండి దేహం పోయేటప్పుడు నేను చనిపోతున్నాను అని మీరు అనుకోరు. ఆ దేహం మీరు కాదని మీకు స్పష్టంగా తెలుస్తూ ఉంటుంది కాని నేను పోతున్నాను అని మీకు అనిపించదు. నేను చనిపోతున్నాను అని అనుకునేవాడు, వాడు ఎంత పండితుడు అయినా అజ్ఞానంలోనే ఉన్నట్లు. తపస్సు దేనికి? నువ్వు బ్రహ్మము అయి ఉన్నావు కదా అయితే అది నీకు అనుభవంలో లేదు. ఎందుకు అనుభవంలో లేదు? నీకు ఉన్న వాసనల వలన. ఏ కారణాల వలన నీ మనస్సు బాహ్యముఖం అవుతుందో, నీకు లోపల ఆ కారణాలు ఉన్నంతకాలం నువ్వు తపస్సు చేస్తూ ఉండవలసిందే. మూలతలంపు మూలంలోకి వెళ్ళే ప్రయత్నంలో నీకు వచ్చిన కష్టాల్ని తట్టుకోవటం తపస్సు. మూలతలంపు యొక్క మూలంలోకి వెళ్ళటం జ్ఞానం.

యోగ చికిత్స, రోగ చికిత్స. మనకు రోగం వచ్చిందనుకోండి మందులు వాడతాం, పత్యం చేస్తాం, ఇదంతా ఆరోగ్యం కోసం సాధన. యోగసాధన అంటే - నువ్వు ఏదిగా ఉన్నావో అది నీవే, అది నీకు అనుభవంలో లేదు. అది అనుభవంలోనికి తెచ్చుకుంటేనేకాని

నువ్వు సుఖి అవ్వలేవు. ఆ వస్తువును నీకు అనుభవంలోనికి తీసుకురావటానికే తపస్సు. అదే యోగ సాధన. యోగము అంటే దేహాన్ని ఎప్పుడూ నీ స్వాధీనములో ఉంచాలి. అది కూడా తపస్సులో ఒక భాగం. తపస్సుచేత దేహాన్ని సంస్కరింపచేయాలి. నువ్వు ఆరోగ్యంగా ఉంటే కదా ఏదైనా పని చేసుకుంటావు. అలాగే సాధన చేయటానికి అనుగుణంగా దేహాన్ని ఫిట్‌గా ఉంచాలి. భక్తియోగం, ధ్యానయోగం ఇవన్నీ దేహానికి ఫిట్‌నెస్ తీసుకురావాలి. వాక్కు సంస్కరింపబడాలి. అంటే వాక్కు సరళంగా ఉండాలి, సౌమ్యంగా ఉండాలి. భగవాన్ అంటారు మీ మాటలో ప్రేమ ఉంటే, మీ మాటలో ఆప్యాయత ఉంటే పాండిత్యం ఎందుకు? ఒకవేళ నీ మాటలో ఆప్యాయత లేదు అనుకో, నీ మాట వెనకాల ప్రేమలేదు అనుకో నీ భాష నాకెందుకు? నేనేం చేసుకుంటాను అన్నారు భగవాన్. మనస్సుకి తపస్సు ఉండాలి. మనస్సుని శిక్షింపచేయటం అంటే తడిగుడ్డని పిండితే అందులో ఉన్న నీళ్ళు ఎలాకారిపోతాయో అలాగే భక్తియోగమో, ధ్యానయోగమో ఏదో యోగం ద్వారా నీ మనస్సుని పిండితే అందులో ఉన్న సంస్కారాలు అంటే పునర్జన్మలు తీసుకువచ్చే కారణాలు అన్నీ బయటకు వచ్చి కాలి బూడిద అయిపోతాయి.

గురువు అంటే చైతన్యము, గురువు అంటే ఈశ్వరుడు. కొన్ని రోగాలు స్కానింగ్‌కి దొరకవు. స్కానింగుకు దొరికితే మందులు వేసుకుని వాటిని పోగొట్టుకుంటారు. అలాగే మనకు తెలియని వాసనలు మనలో చాలా ఉంటాయి. గురువు ఏమి చేస్తాడు అంటే ఆ వాసనలు వాడికి తెలిపి, కొన్ని పరిస్థితులు మీకోసం సృష్టించి ఆ ఇరుకులో మిమ్మల్ని పెడతాడు. నలుగురిచేత తిట్లుతినే పరిస్థితులు తీసుకువచ్చి పెట్టేస్తాడు. అంతకుముందు మిమ్మల్ని ఆప్యాయంగా చూచేవాళ్ళు కూడా మీకు కష్టదశ వచ్చేటప్పటికి ముఖం పక్కకు పెట్టుకుని వెళ్ళిపోతారు. వాళ్ళు వెళ్ళిపోవాలని వెళ్ళరు. మీ గురువు వాళ్ళని అలా తిప్పేస్తూ ఉంటాడు. అంటే మీలో ఉన్న పసరు కక్కించటానికే ఇది అంతా చేస్తాడు. ఏమిటి నిన్నటి వరకూ మనతోటి ప్రేమగా ఉన్నారు, ఇవాళ మనం కనిపిస్తే దూరంగా వెళ్ళిపోతున్నారు అని మీరు అనుకుంటారు. వాళ్ళమీద మీకు మమకారం పోవటంలేదు అనుకోండి ఆ మమకారం పోగొట్టటానికి ఇలా చేస్తాడు. ఇవన్నీ గురువు చేసే పనులు. జీవుడిని శుభ్రంగా పిండేస్తాడు, పిండేసి ఊరుకోడు. మిమ్మల్ని రోడ్డుమీద విడిచిపెట్టడు. ఆయన స్వరూపం మీకు ఇస్తాడు. అదే పరమసుఖం.

అహంకారం సామాన్యమైనది కాదు. అహంకారం అంత తొందరగా లొంగుతుందా! అహంకారం బయటి గొడవలతోటి తాదాత్మ్యం చెంది బలిసిపోయి ఉంది. బలిసిపోయిన ఏనుగు ఒక సింహానికి తప్పించి ఇంకో జంతువుకి లొంగుతుందా? అలాగే గురువు





అనేక సంఘటనలు జరుగుతూ ఉంటాయి, మెలకువ వచ్చాక అవి అన్నీ అసత్యమే అని మనకు తెలుస్తుంది, నువ్వు చేసే మహిమలు కూడా అటువంటివే. ఏదో అలవాటును బట్టి నువ్వు చేసేస్తున్నావు కాని దానివలన నీకు ఏమీ జ్ఞానం రాదు సరికదా మనస్సు బాహ్యముఖానికి వెళ్ళిపోతుంది. అందుచేత ఆ విషయంలో కొంచెం జాగ్రత్తపడు అని చెప్పారు. భగవంతుడు నీ హృదయంలో ఉన్నాను అని చెపుతున్నాడు. మహిమలు ఎక్కడికి తీసుకుని వెళుతున్నాయి, నిన్ను బాహ్యముఖానికి తీసుకొనిపోతాయి. మనస్సు అంతర్ముఖమైతే కాని నీకు ఆత్మజ్ఞానం కలుగదు.

**బ్రహ్మభూతః ప్రసన్నాత్మా నశోచతి నకాఙ్క్షతి,**
**సమస్సర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్ (18-54)**

బ్రహ్మభూతః అంటే నువ్వు దేహంగా ఉండకు, మనస్సుగా ఉండకు, బ్రహ్మంతోటి ఏకత్వం సంపాదించు. ప్రసన్నాత్మా అంటే ప్రశాంతమైన మనస్సుని సంపాదించు. నువ్వు మాటమాటకి ఉద్రేకపడవద్దు. శాంతచిత్తం కలవాడికి కాని ఆత్మజ్ఞానం కలుగదు. మీ శరీరంతోటి, మనస్సుతోటి, మీ ఇష్టాలతోటి, అయిష్టాలతోటి మీరు ఎలాగైతే ఇప్పుడు ఏకీభావన పొందుతున్నారో అలాగే లోపల ఉన్న బ్రహ్మముతోటి మీరు ఏకభావన పొందినప్పుడు శాంతచిత్తము మీకు లభ్యమైనప్పుడు ఇంక మీకు కోరికతోటి పనిఏముంది? దుఃఖంతోటి పనిఏముంది? కోరికలు లేనివాడికి ఇంక పునర్జన్మలు లేవు. సమః సర్వేషు భూతేషు అంటే నీవు జీవకోటి పట్ల సమానభావం కలిగి ఉండాలి. మీకు ఇష్టాయిష్టాల వల్లే మనస్సు మురికి అవుతుంది. అందుచేత మీకు ఇష్టాయిష్టాలు లేకపోతే, మీ మనస్సులో హెచ్చుతగ్గులు లేకుండా ఉంటే, మీకు సమానబుద్ధి కలిగితే అప్పుడు నా పట్ల మీకు భక్తి కలుగుతుంది. నాపట్ల మీకు విశ్వాసం కుదురుతుంది అన్నాడు పరమాత్మ.

**వివిక్త సేవీ లఘ్వాశీ యతవాక్కాయ మానసః**
**ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః (18-52)**

వివిక్తసేవి అంటే రోజూ కొంతసేపు ఏకాంతంగా ఉండండి. మీరు ఏకాంతంగా ఉన్నప్పుడే మీ మనస్సులో ఉన్న బలహీనతలు తెలుస్తాయి. రోగం తెలిసాక దానిని తగ్గించుకోవటానికి ప్రయత్నం చేయవచ్చు, అసలు రోగమే తెలియకపోతే మనం మందులు వాడం కదా. అందుచేత మీ మనస్సులో ఉన్న దానిని మీ మనస్సుతోటే చూచుకోండి ఎదుటివాళ్ళు మిమ్మల్ని ఎలా చూస్తున్నారో అలా మీరు చూచుకోకండి. ఏకాంతంగా కూర్చుని మిమ్మల్ని మీరు చూచుకోండి. లఘ్వాశీ అంటే ఆహారవిషయంలో జాగ్రత్తగా ఉండండి. ఎక్కువ తినవద్దు, తక్కువ తినవద్దు. యుక్తంగా తినండి. మీ శరీరం కూడా గురువే

700 శ్లోకాలు ఉన్నాయి అందులో ఒక్క శ్లోకం మీ గుండెకు పడితే మీరు బాగుపడిపోతారు, మీరు ఆత్మసుఖాన్ని పొందుతారు. అప్పుడు మీరు సుఖం కోసం బాహ్యవస్తువులమీద, మనుషుల మీద ఆధారపడవలసిన పనిలేదు. స్వార్థంతో కూడిన కోరికల వలన, స్వార్థంతో కూడిన పనుల వలన మనకు పునర్జన్మలు వస్తాయి కాని లోపల ఉన్న సత్యం తానుగా మనకు గోచరించినప్పుడు ఇంక పునర్జన్మలతో పనిలేదు.

**ఈశ్వరః సర్వభూతానాం హృద్దేశేర్జున తిష్ఠతి (18-61)**
**భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా**

ఈశ్వరుడు అంటే ఈ సృష్టికి ప్రభువు, ఆయనే కర్త. మనందరికి శరీరాలు ఉన్నాయి కదా. ఆ శరీరాలను వారి ఖర్మానుసారం నడిపేవాడు ఈశ్వరుడు. ఆయనను కాదని మనం చేసేది ఏమీ లేదు. మీ అందరి హృదయాలలో అంతర్యామిగా తిష్టవేసుకుని ఉన్నాను అని భగవంతుడు ఆయన ఎడ్రసు చెపుతున్నాడు. కాని మనం ఆయన కోసం క్షేత్రాలలో, యాత్రలలో, మరోచోట, మరోచోట ఎక్కడో బయట వెతుకుతున్నాము. అంటే మనకు బాహ్యచూపు అలవాటు అయిపోయింది. నేను మీ హృదయంలో ఉన్నాను అని పరమాత్మ చెప్పినా, అది మనం చదివినా మన మనస్సు, ఇంద్రియాలు హృదయాభిముఖంగా ప్రయాణం చేయటంలేదు. మనం ఏదైనా సత్కర్మలు చెయ్యవచ్చు అంతమాత్రంచేత ఆత్మజ్ఞానం రాదు. ఈశ్వరానుగ్రహం లేకుండా ఈశ్వరుడు మనకు తెలియబడడు. నువ్వు సత్కర్మ చేస్తున్నా అది ఏ ప్రేరణ వలన చేస్తున్నావో, నీ లోపల ఉద్దేశం భగవంతుడు చూస్తాడు. మనం ప్రపంచాన్ని మభ్యపెట్టవచ్చు కాని అంతర్యామిగా ఉన్న ఈశ్వరుడిని మభ్యపెట్టలేము.

మాయ అంటే ఏమిటి అని ఒకరు భగవాన్‌ను అడిగారు. మాయ అనే శబ్దానికి ఏది లేదో అది మాయ అని మామూలుగా అర్థం చెపుతూ ఉంటారు. మాయ అంటే బయటలేదు, నీ దురాలోచనలు, నీ స్వార్థం, నీ అలవాట్లు, నీ వాసనలు, నీ సంస్కారాలు ఇవే మాయ. వాటిలో నుండి విడుదలపొందితే అసలు మాయ అనేది కనపడదు. వాడి దేహబుద్ధే వాడికి మాయ, తానుకానిది తాను అనుకొంటాడు అదే మాయ అని చెప్పారు. ఈయన నా స్నేహితుడు, ఈయన కొన్ని మహిమలు చేస్తాడు అని ఒక భక్తుడు భగవాన్‌తో చెప్పారు. నువ్వు మహిమలు చేస్తున్నావా, దేనికోసం చేస్తున్నావు అని భగవాన్ అడిగారు. మహిమలు చేస్తూ ఉంటే ఇతరులను ఆకర్షించవచ్చు, జనం ఎక్కువగా వస్తూ ఉంటారు అని చెప్పాడు. నువ్వు ఎవరివో నీకు తెలియదు, నీ లోపల ఏముందో నీకు తెలియదు. నువ్వు మహిమలు చేసి ఇతరులను ఆకర్షిస్తావు, పోనీ నీకు జనాకర్షణ వస్తుంది, దాని వలన నీకు వచ్చే ప్రయోజనం ఏమిటి? అది కూడా స్వప్నంతో సమానమే. మనకు స్వప్నంలో





అనుగ్రహానికి తప్పించి అహంకారము దేనికీ స్వాధీనం కాదు. అహంకార, మమకారములు ఉన్నంతసేపు ఏ మనిషికీ శాంతి దొరకదు. ప్రతీ మానవుడు అహంకారముతో, మమకారముతో పనిచేస్తాడు, బంధంలో పడతాడు. ఒక జ్ఞాని తప్పించి, ఒక బ్రాహ్మీస్థితి పొందినవాడు తప్పించి ఎవడూ అహంకార మమకారాలు లేకుండా పనిచేయలేడు. ఒకడు బుద్ధుడు దగ్గరకు వచ్చి దేవుడు లేడు అన్నాడు. నువ్వు చెప్పింది కరక్టే వెళ్ళిపో అన్నాడు. ఇంకో పదిరోజులకు ఇంకొకడు వచ్చి దేవుడు ఉన్నాడు అన్నాడు. ఇదీ రైటే వెళ్ళిపొమ్మన్నాడు. ఇంకొకడు వచ్చి ఏమండీ దేవుడు ఉన్నాడని కొంతమంది చెబుతున్నారు, దేవుడు లేడని కొంతమంది చెబుతున్నారు, ఇంతకీ దేవుడు ఉన్నాడా? లేడా? అని బుద్ధుడిని అడిగాడు. నువ్వు దేవుడు ఉన్నాడని అనుకుంటున్నావు, లేడని అనుకుంటున్నావు కదా! ఉన్నాడో లేడో అనుకునే వాడు ఒకడు నీలోపల ఉన్నాడు కదా. వాడు నీకు బయట నుంచి వస్తున్నాడా? లోపల నుంచి వస్తున్నాడా? అని బుద్ధుడు అడిగాడు. అనుకునేవాడు లోపల నుంచే వస్తున్నాడు అన్నాడు. వాడు ఎక్కడనుంచి ఉదయించి వస్తున్నాడో అక్కడికి వాడిని పంపగలిగితే అక్కడకు వెళ్ళిన వెంటనే తనని తాను పోగొట్టుకొంటాడు. ఆ మూలతలంపు మూలంలోనికి వెళ్ళటమే తపస్సు. అప్పుడు నీకు ఇంక తలంపులు ఉండవు. అసలు దేవుడు ఉన్నాడా? లేడా? అనే సమస్యే నీకు రాదు అన్నాడు బుద్ధుడు.

కామ, క్రోధాలు జయించటం కష్టం అని పరమాత్మ భగవద్గీతలో చెప్పాడు. మీరు కంగారుపడకండి. కోపం వచ్చిందనుకోండి, ఈ కోపం ఎవరికి వస్తోంది అని ప్రశ్నించుకోండి. ఏ నేనుకి వస్తోంది? కోరిక వస్తోంది అనుకోండి. రానివ్వండి, దానిని అణచివేయటానికి ప్రయత్నించకండి. దానిని ఫేస్ చెయ్యండి. ఈ కోరిక ఏ నేనుకి వస్తోంది అని దానిని ప్రశ్నించటం మొదలుపెట్టండి, ఆ నేనుని ప్రశ్నిస్తూ ఉంటే నువ్వు ప్రశ్నించగా, ప్రశ్నించగా అది అబద్ధంకాబట్టి డిజప్పియర్ అయిపోతుంది. ఆ నేను ఎప్పుడైతే డిజప్పియర్ అయ్యిందో ఆ నేనుకి వచ్చే కోరికలు కూడా డిజప్పియర్ అయిపోతాయి. మీరు ఏకాంతముగా కూర్చున్నప్పుడు ఏదో తలంపు వస్తుంది కదా, అవి ఎటువంటి తలంపులు వస్తున్నాయో చూచుకోండి. నీ తలంపులు నీకు జ్ఞానం తీసుకురావటానికి సహకరిస్తున్నాయా లేక అజ్ఞానం పెంచే తలంపులు వస్తున్నాయా మీరు చూచుకోండి. అందుకే వేదంలో ఏమని చెప్పారంటే ఓ భగవంతుడా, ఓ ప్రభువా నా మెదడునిండా మంచి తలంపులు వచ్చేటట్టు చెయ్యి. నేను ఎటుచూచినా, ఏ దిక్కు నుంచి వచ్చినా, నాకు సద్బుద్ధిని, సహృదయాన్ని పెంచే తలంపులు వచ్చేటట్టు నన్ను ఆశీర్వదించు ప్రభూ. ఎందుచేతనంటే మంచి తలంపులు వస్తే నా ముడి తెగిపోతుంది అని ప్రార్థించాడు. ముడి అంటే మనంకాని దేహాన్ని, మనస్సుని తీసుకువెళ్ళి చైతన్యానికి

ముడివేసేసారు ఆ ముడినే గ్రంథి అంటారు. ఇప్పుడు మన సాధన దేనికి? ఆ ముడిని కత్తిరించటానికి. ఆ ముడిని కత్తిరించాలి అంటే వైరాగ్యం ఉండాలి. ఆ ముడి చిక్కులు పడిపోయి ఉంది. ఊరికే చేత్తోటి తీద్దామంటే రాదు. అది బయట లేదు కదా. అది బయట ఉంటే బాహ్యమైన కత్తితో నరకవచ్చు. ఆ ముడి లోపల ఉంది కాబట్టి వైరాగ్యమనే కత్తితోటి నరుకు. ఆ నరికినప్పుడు దేనికది ఆత్మకి ఆత్మ, అనాత్మకి అనాత్మ విడిపోతుంది. ఆ ముడి తెగేవరకూ నువ్వు లేని దానిని ఉంది అనుకుంటావు, ఉన్న బ్రహ్మాన్ని లేదు అనుకుంటావు. అరచేతిలో ఉన్న వస్తువుని ఎంత స్పష్టంగా చూస్తామో అలాగ వైరాగ్యం అనే ఖడ్గంతోటి ఆ ముడిని నరికినప్పుడు ఉన్న స్వదస్తువు ఉన్నట్టుగా తెలుస్తుంది. ఆ ముడి నరకటానికి కూడా మనకు శక్తి ఉండాలి. ఆ శక్తి మనకు గురువే ఇవ్వాలి. గురువు దగ్గర నుంచి రాకపోతే కేవలం మన తెలివితేటల్ని బట్టి ఆ వస్తువును పొందలేము.

మీరు నాకు ఏదైనా సహాయం చేసారనుకోండి, వారు నాకు సహాయం చేసారు అనుకుంటాను. కాని దేవుడు మాకు సహాయం చేసాడు అని ఎవరూ అనుకోరు. మనం ఎంత? మన తెలివితేటలు ఎంత? మనం మోక్షంలో ఉన్నా, మోక్షంలో ఉన్నాము అనే భావన రావటం, ఆ మోక్షంలో స్థిరత్వం కలగచేయటం ఇవన్నీ గురువు అనుగ్రహమే. మనకి సాధన చెయ్యాలనే బుద్ధి కలగటం కూడా గురువు దయే. భగవదనుభవం పొందటానికి మనకి అడ్డువచ్చే అలవాట్లని పోగొట్టుకోవాలి, ఈ అలవాట్లని పోగొట్టుకోకుండా మనం స్వరూపంలో స్థిరపడే అవకాశం లేదు. నువ్వు మృత్యువులేని స్థితిని పొందాలంటే శరీరం మరణిస్తున్నా నేను మరణిస్తున్నాను అనే భావన నీకు రాకుండా ఉండాలంటే దేహగతమైన అలవాట్లు, మనోగతమైన అలవాట్లు పోవాలి. అలవాట్లు ఊరికే పోవు. ఆ అలవాట్లని పోగొట్టుకోవటానికి ఆధ్యాత్మిక సాధన అవసరం. ఆ సాధన గురువు, ఆ ప్రయత్నం చేయించేవాడు గురువు, గమ్యానికి తీసుకువెళ్ళేవాడు గురువు. మనలను అన్‌బ్రోకెన్ హేపీనెస్‌లో ఎండ్‌లెస్‌హేపీనెస్‌లో స్థిరపరచేవాడు గురువు. ఎవ్విర్ తింగ్ ఈజ్ గురు.

గురువుకి రూపం ఎందుకు? గురువు ఆ రూపాన్ని ఏమి చేసుకుంటాడు. రూపంలేని పదార్థాన్ని మనం చూడలేము అందుచేత ఆ సత్‌పదార్థమే ఏదో శరీరం తొడుక్కుని గురు రూపంలో వస్తుంది. గురువు అన్నా, ఆత్మ అన్నా, ఈశ్వరుడు అన్నా ఒక్కటే. ఒక చిన్న అలవాటులోంచి మనం బయటికి వచ్చాము అనుకోండి అది భగవంతుడి యొక్క అనుగ్రహం. ఆయన అనుగ్రహం లేదు అనుకోండి మనం ఆ చిన్న అలవాటులోంచి కూడా బయటకు రాలేము. అందుచేత మనం ఏదైనా మాట్లాడినా, ఏదైనా పనిచేసినా, ఏదైనా ఆలోచన వచ్చినా దేవుని అనుగ్రహం కోసమే పని చేయాలి. దేవుని అనుగ్రహం లేకపోతే అన్నీ ఉన్నా





ఏమీ లేనట్టే. మనకి ఏమీ లేకపోయినా దేవుని అనుగ్రహం ఉంటే అంతా ఉన్నట్టే.

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 04-07-2011, పాలకొల్లు)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ప్రపంచంలో ఎంతమంది మనుషులు ఉన్నారో అన్ని రకాల మనస్సులు ఉంటాయి. ఒకరి మనస్సుకు ఇంకొకరి మనస్సుకు సంబంధం లేదు. ఎవరి పద్ధతి వారిదే. భారతాన్ని మీరు క్లోజ్‌గా పరిశీలన చేస్తే రకరకాల మనుషులు, రకరకాల పద్ధతులు మీకు కనిపిస్తాయి. ప్రపంచంలో ఇన్ని రకాల మనుషులు ఉన్నారు కదా అని మీకు తెలుస్తుంది. కొంతమందిని బ్లాక్‌హార్స్ అంటారు. బ్లాక్‌హార్స్ అంటే పైకి నూటికి నూరుపాళ్ళు మంచివాడు కింద మనకు కనిపిస్తాడు కాని లోపల నూటికి నూరుపాళ్ళు చెడ్డవాడుగా ఉంటాడు. అంటే బయటకు నూటికి నూరుపాళ్ళు తెల్లగా ఉన్నట్లు కనిపిస్తాడు కాని లోపల నల్లగా ఉంటాడు. యూ ఆర్ లైక్ ఎ బ్లాక్ హార్స్ అంటే నువ్వు బాహ్యంగా ఎలాగ కనిపిస్తున్నావో అలాగ లోపల లేవు అని చెప్పటం.

మనం 80 ఏళ్ళు బతికాము అనుకోండి. మనం బాగుపడటానికి ప్రతిరోజూ ఒక అవకాశం. అందుచేత ఒక్కరోజుని కూడా మనం దుర్వినియోగం చేసుకోకూడదు అంటే పాడుచేసుకోకూడదు. ఈ ప్రపంచం గొడవలలోనికి, మనకి అవసరం లేని గొడవలలోనికి వెళ్ళి మనం కాలాన్ని పాడుచేసుకుంటున్నాము. వాటి వలన మనకు కలిసివచ్చేది ఏమీ లేదు పైగా మన మనస్సు పొల్యూట్ అయిపోతుంది. నీ మనస్సును బాగుచేసుకోవటం కంటే మించిన పని నీకు ఏమైనా ఉందా అని పరమాత్మ అడుగుతున్నాడు. వ్యాసుడు గురించి ఏమని చెపుతారు అంటే ఆయన జీవితంలో కాలాన్ని పాడుచేసుకోలేదు. సాధనలోకాని, సాహిత్యం సృష్టి చేయటంలోగాని, సమిష్టిగా దేశం గురించి ఆలోచించటంలోకాని ఆయన కాలాన్ని వృథా చేయలేదు, అలా కష్టపడితే అంత సాహిత్యం సృష్టించాడు. మనం కాలాన్ని పాడుచేసుకొంటున్నాము. పోయిన డబ్బు మరల సంపాదించవచ్చు కాని పోయినకాలం తిరిగి రమ్మంటే రాదు. అందుచేత మనం ప్రతీరోజు, ప్రతీగంట సద్వినియోగం చేసుకోవాలి.

మొట్టమొదటిలో మన భారతదేశంలో భగవద్గీతను ప్రచారం చేసినవారు శంకరాచార్యులవారు. ఆచార్యులవారిని శివుడి అంశ అని చెపుతారు. ఆచార్యులవారు భారతదేశం అంతా తిరిగి గీతను ప్రచారం చేయటం వలన ఆ గ్రంథం పాపులర్ అయ్యింది. ఆచార్యులవారు ఏమన్నారు అంటే వేదాలు అంటే సముద్రాలవంటివి, ఒక వేదం చదవటానికే మన జీవితకాలం సరిపోదు, నువ్వు ఆ గొడవలలోనికి వెళ్ళనక్కరలేదు, భగవద్గీత నీ జేబులో ఉంటే నాలుగు వేదాలు నీ జేబులో ఉన్నట్లే, వేదాలసారం భగవద్గీత అని చెప్పారు. భగవద్గీతలో

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు

| | | |
|---|---|---|
| సెప్టెంబరు | 1 | ఐ-భీమవరం |
| సెప్టెంబరు | 23 | సత్యసాయి నిగమ్, హైదరాబాద్ (సద్గురు శ్రీ నాన్నగారి జన్మదినోత్సవం) |
| అక్టోబరు | 2 | జిన్నూరు, శ్రీ రమణ క్షేత్రం |

With malice to none, Charity even unasked, and help to all creatures in thought, word and deeds, is the pious nature of good men, always.

- Mahabharatha

# సద్గురు శ్రీ నాన్నగారు

వ్యవహారికంగా జిన్నూరు గ్రామ నివాసి, పారమార్థికంగా హృదయవాసి అయిన సద్గురువు శ్రీ నాన్నగారి జన్మదినోత్సవాన్ని ది॥ 23-09-2011న జరుపుకోబోతున్నాం. మన మధ్యే అతిసామాన్యంగా జీవిస్తూ, అనేక మంది భక్తుల ప్రేమాభిమానములను గౌరవాన్ని చూరగొని, ఉత్కృష్టమైన ఆధ్యాత్మిక విషయాలను దైనందిన జీవితానికి అన్వయించి, సరళముగా శ్రీ రమణ తత్త్వాన్ని బోధిస్తూ, అంతిమ సత్యంలోకి మేల్కొలపడం శ్రీ నాన్నగారి విశేష లక్షణం. భగవాన్ శ్రీ రమణ మహర్షి యొక్క ప్రియభక్తుడు, జీవకోటి ప్రేమికుడు, సరళ వక్త, సద్గురువు, కర్మయోగి, మృదుభాషి, దయానిధి అయిన శ్రీనాన్నగారు మన మధ్య ఉండడం మరియు మనము శ్రీ నాన్నగారితో సన్నిహితంగా మసలడం అనేక జన్మల పుణ్య ఫలితమే! భగవాన్ శ్రీ రమణమహర్షి బోధాసారము, ఆశయాలతో నిండిన శ్రీనాన్నగారి జీవితవిధానము మరియు బోధ ద్వారా అనేకమంది ఉద్ధరింపబడుతున్నారు. శ్రీ నాన్నగారి దైనందిన జీవితం చాలా సరళమైనది, క్రమబద్ధమైనది. అనేక ప్రాంతాలలో ప్రవచనాల ద్వారా మరియు రమణభాస్కర మాసపత్రిక ద్వారా జ్ఞానబోధను అందించుటయే కాక, ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం వారిని దర్శించుటకు వచ్చిన భక్తులతో సరళమైన సంభాషణ ద్వారా తత్త్వబోధ చేసి భక్తుల సందేహాలను నివృత్తి చేస్తారు. భక్తులు శ్రీ నాన్నగారి చుట్టూ అత్యంత శ్రద్ధతో నిలబడి వారి నోటినుండి వెలువడిన జ్ఞానముత్యాలను ఏరుకుంటారు. అట్టి సద్గురువు శ్రీ నాన్నగారి బోధను ఆచరణలో పెట్టి, మనమందరము తరించి శాంతి సామ్రాజ్యానికి వారసులం కావాలి.

**- చావలి సూర్యనారాయణ మూర్తి, అమలాపురం**

# గురువే సాధన - గురువే సాధ్యం

మనం ఆలోచిస్తున్నాము, మాట్లాడుతున్నాము, చూస్తున్నాము వీటినన్నిటిని మనమే చేస్తున్నాము అనే భావన ఉంటుంది మనకు. కాని గురువులు అంటారు "నేను నీలో ఉండి నీ మనస్సు ద్వారా ఆలోచిస్తున్నాను, నీ మనస్సు ద్వారా నేనే ధ్యానం నీచేత చేయిస్తున్నాను, నీ కళ్ళ ద్వారా చూస్తున్నాను, నీ వాక్కు ద్వారా నేను మాట్లాడుతున్నాను. నీ చెవుల ద్వారా నేను వింటున్నాను అందుచేత నేనే సత్యం, నిత్యం, నీలో నేను ఉన్నానని ఆ స్థితిని ఆలంబనం చేసుకొని నడుచుకో" అంటారు. సద్గురు కృప కలిగితే మనస్సు నిశ్చలమౌతుంది. శిష్యుడు ఎక్కడ ఉంటాడో గురువు అక్కడ ఉంటాడు అది గురువు యొక్క సత్తా. గురువు యొక్క గొప్పతనం. ఈ సత్యాన్ని గురువు ఆంతరంగిక భక్తులే గ్రహిస్తారు. అది అనుభవానికి సంబంధించిన విషయం. శ్రీనాన్నగారు "నేను ఇన్ని గంటలు సాధన చేస్తున్నాను అని మీరు అనుకొంటారు మీ పౌరుషం కొలది అది జరగటంలేదు. సాధన చెయ్యాలనే కోరికను ఆ పనిని గురువే ఏర్పాటు చేస్తాడు" అన్నారు. ఇక మనం ఎక్కడ ఉన్నాము. ఉన్నాము అనుకోవటం అజ్ఞానం. గురువు అనుగ్రహం మూలంగానే సిద్ధాంతం ఆచరణగా మారిపోతుంది. గురు కృపకు, సాధనకు తేడా లేదు. గురువు నుండి వెలువడే తరంగాలు అందుకోవటమే సాధకుని పని. గురువు అందరి హృదయాలనూ శోధించి వారి వారి అవసరాలను గుర్తించి సమాధానపరచటం జరుగుతుంది. సాధకుడు పెదవి విప్పకుండానే ప్రశ్న వేస్తాడు. గురువు నోరు మెదపకుండానే చూపుతో సమాధానం ఇస్తాడు. గ్రహించలేకపోతే నోటిని ఉపయోగిస్తాడు. గురువు సమక్షంలో మౌనంగా కూర్చుంటే చాలు శక్తి తరంగాలు అందుతాయి. కంచి పరమాచార్యులవారు "మన అంతఃకరణాన్ని గురువుకు ఇస్తే మనం చెయ్యవలసిన సాధన మన కొరకు ఆయనే చేస్తాడు ఇది పరమ సత్యం. ఇది అనుభవంలోని విషయాలు వారు మన మధ్య తిరుగుతూ ఉండటం మన అదృష్టం. ఈ విషయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. గురు ప్రసాదానికి పాత్రులైనవారు ఆయన ఎన్నుకొన్నవారే" అన్నారు. గురువులభిస్తే సంశయాలు అన్నీ చిన్నాభిన్నమైపోతాయి. మనో రోగాలు అన్నీ తొలగిపోతాయి. గురువు ద్వారా లోచూపు కలుగుతుంది ఆయన ప్రసాదం వల్లనే శిష్యుడు తోమిన పాత్రలా ప్రకాశిస్తాడు. గురువు శిష్యుని యొక్క జుగుప్స మోహాల వంటి అష్టపాశాలను 'దయ' అనే ఖడ్గముతో ఖండిస్తాడు. గురువు ఎదుట అహంకారంతోను, అబద్ధాలతోను మాట్లాడకూడదు. భాగవతంలో "అన్ని దోషాలకు మొత్తంగా సద్గురుని పాదాలపై అచంచలమైన భక్తి కావాలి" అంది. గురువు లభిస్తే ఆనందం లభిస్తుంది. అప్పుడు ప్రతీవాడికీ ఇంట్లోనే ఆ పరపురుషుడు దొరుకుతాడు. తల్లి ఏది చేసినా ధ్యాస పిల్లల మీదే ఉంటుంది. అలాగే గురువు అంతిమ ధ్యేయం పొందేవరకూ శిష్యునిపై అలాగే ఉంటారు. కబీర్ "సద్గురువు సాన్నిధ్యంలో ఒక్క క్షణకాలం ఉంటే లక్షలాది పాపాలు పోతాయి" అన్నారు. గురువే సాధ్యమంటే అదే.

**- సాగిరాజు రామకృష్ణంరాజు, అర్ధవరం**